క్లుప్తంగా

పోషకాహారం తీసుకోవాలి



విద్యార్థినిని అభినందిస్తున్న ఎంఈవో

వేములవాడఅర్బన్: చిన్నారులు పోషకాహారం తీసుకోవాలని మండల విద్యాధికారి బన్నాజీ అన్నారు. పట్టణంలోని ఉర్దూ మీడియం పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించగా ఆయన హాజరై విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సుహాసిని, ఉపాధ్యాయులు, విద్యార్థినులు తదితరులున్నారు.

స్వయంపాలనా దినోత్సవం



సిరిసిల్లటౌన్: సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా స్వయం పరిపాలనా దినోత్సవం నిర్వహించారు. చిత్రపటానికి పూల అలంకరణ చేసి, కళాశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. అధ్యాపకులుగా బోధించిన పలువురు విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కే. విజయ రఘునందన్, అధ్యాపకులు డి.దేవయ్య, బి వెంకటేశం, సామల వివేకానంద, కనకయ్య, చంద్రమౌళి, ఆంజనేయులు, అరుంధతి, విజయ, సురేశ్, లింగం, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతలకు సన్మానం



సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రానికి చెందిన శ్యామంతుల అనిల్, దుంపెన రమేశ్ గతనెలలో విజయవాడలో తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో జాతీయ అవార్డులు అందుకోగా బుధవారం వారిని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఆలయ కమిటీ చైర్మన్ గడ్డం జితేందర్, వైస్‌చైర్మన్ గంట వెంకటేశ్ గౌడ్, ఎల్లారెడ్డిపేట గౌడ సంఘం అధ్యక్షుడు నాగుల ప్రదీప్‌గౌడ్, గంట అంజాగౌడ్, తదితరులు శాలువాలతో సత్కరించారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

తంగళ్లపల్లి: మండలకేంద్రంలోని శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయం ప్రారంభ మహోత్సవానికి జెడ్పీటీసీ పూర్మాని మంజుల రాంలింగారెడ్డి దంపతులు బుధవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు.

పరామర్శ

బోయినపల్లి: మండలంలోని జగ్గారావుపల్లి గ్రామానికి చెందిన సీఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ చాడ శివకృష్ణారెడ్డి రాజస్థాన్‌లో ప్రమాదవశాత్తు మృతిచెందాడు. బాధిత కుటుంబాన్ని బుధవారం చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పరామర్శించారు. సెస్ డైరెక్టర్ కొట్టిపెల్లి సుధాకర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కత్తెరపాక కొండయ్య తదితరులున్నారు.

రామన్నపేటలో ఏనుగు మనోహర్‌రెడ్డి..

మండలంలోని రామన్నపేట గ్రామానికి చెందిన అన్నాడి బాపిరెడ్డి ఇటీవల మృతిచెందాడు. బాపిరెడ్డి కుటుంబసభ్యులను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి పరామర్శించారు. సర్పంచ్ కన్నం మధు, ఎంపీటీసీ అక్కెనపెల్లి ఉపేందర్, ఉపసర్పంచ్ మిట్టపల్లి శ్రీనివాసరెడ్డి, వెంకటరెడ్డి, సింగిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, బద్దం గోపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

కోనరావుపేట: మండలంలోని కొండాపూర్‌కు చెందిన పిట్టల రమేశ్ ఇటీవల మృతిచెందాడు. బాధిత కుటుంబాన్ని బీజేపీ నాయకులు పరామర్శించారు. బీజేపీ మండలాధ్యక్షుడు గొట్టె రామచంద్రం, ప్రధాన కార్యదర్శి బొల్లారం తిరుపతి, మిర్యాల్‌కార్ బాలాజీ తలా రూ.వెయ్యి చొప్పున ఆర్థికసాయంతో పాటు 50 కేజీల బియ్యం అందించారు. నాయకులు జవ్వాజి తిరుపతిగౌడ్, మామిడి లచ్చిరెడ్డి, యశోద రాజు తదితరులున్నారు.

విగ్రహావిష్కరణ

ఎల్లారెడ్డిపేట: సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మండలంలోని రాచర్లగొల్లపల్లిలో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని బుధవారం సర్పంచ్ పాశం సరోజన ఆవిష్కరించారు. జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు, ఎంపీపీ రేణుక, ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, సెస్ డైరెక్టర్ కృష్ణహరి, సింగిల్ విండో చైర్మన్ కృష్ణారెడ్డి, నాయకులు సుభాశ్, రమేశ్, సురేశ్, దేవరాజు, అంబేడ్కర్ చైతన్య యూత్ సభ్యులు పాల్గొన్నారు.

నిర్మించి ఏడాదైనా ప్రారంభించలే ?

- అలంకారప్రాయంగా పల్లె దవాఖానాలు
- మర్రిగడ్డలో అద్దె భవనంలోనే కొనసాగింపు
- ఇబ్బంది పడుతున్న వైద్య సిబ్బంది



మర్రిగడ్డలో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న పల్లె దవాఖాన



అద్దె భవనంలో కొనసాగుతున్న ఆరోగ్య ఉపకేంద్రం

చందుర్తి : గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్య సేవలందించేందుకు నిర్మించిన పల్లె దవాఖానాలు ప్రారంభానికి నోచుకోక నిరుపయోగంగా మారుతున్నాయి. హెల్త్ అండ్ వెల్‌నెస్ కేంద్రాలు (పల్లె దవాఖానాలు) పాలకులు, అధికారుల పట్టింపులేమితో ప్రారంభానికి నోచుకోవడం లేదన్న ఆరోపణలున్నాయి. చందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 6 ఉపఆరోగ్య కేంద్రాలున్నాయి. వీటిలో మూడపల్లి, మర్రిగడ్డ ఉప ఆరోగ్య కేంద్రాలను పల్లె దవాఖానాలుగా మార్చారు. వాటి నిర్మాణాలకు రూ.16 లక్షల చొప్పున నిధులు మంజూరుకాగా నిర్మాణాలు పూర్తయ్యాయి. ఏడాది గడిచినా పల్లె దవాఖానాల ప్రారంభానికి మోక్షమెప్పుడోనని పల్లె ప్రజలు ఎదురుచూస్తున్నారు. గతంలో ఉపఆరోగ్య కేంద్రాల్లో ఏఎన్ఎంలతో పాటు ఆశావర్కర్లు మాత్రమే పనిచేసేవారు. ప్రస్తుతం పల్లె దవాఖానాల్లో ఎంబీబీఎస్ పూర్తిచేసిన వైద్యాధికారులు అందుబాటులో ఉండేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో గ్రామీణ ప్రజలకు ఆర్థికభారంతో పాటు దూర ప్రాంతాలకు వెళ్లే తిప్పలు తప్పనున్నాయి.

పల్లె వాకిట్లో వైద్యం

ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో సైతం మారిన జీవన శైలితో వ్యాధులు విజృంభిస్తున్నాయి. సకాలంలో గుర్తించకపోవడంతో కిడ్నీ, పక్షవాతం, గుండె సంబంధిత వ్యాధుల బారినపడుతున్నారు. క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షించి తద్వారా వ్యాధులబారినపడకుండా ఉండటమే లక్ష్యంగా ఈ కేంద్రాలు పనిచేయనున్నాయి. ఒకవేళ సమస్య పెద్దగా ఉంటే ముందుగా పీహెచ్‌సీ, లేదా జిల్లా ఆస్పత్రికి తరలిస్తారు. .

14 రకాల ఉచిత పరీక్షలు

పల్లె దవాఖానాల్లో 14 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ర్యాపిడ్ కిట్లతో ఇక్కడే పరీక్షలు చేసి వెంటనే ఫలితాలను వెల్లడించేందుకు ఏర్పాటు చేయనున్నారు. దీంతో తక్షణమే చికిత్స అందే వీలుంటుందని వైద్యశాఖ ప్రచారం చేస్తోంది. ఈ కేంద్రాల్లో 105 రకాల మందులను అందుబాటులో ఉంచేందుకు నిర్ణయం తీసుకున్నారు. పారాసిటమాల్, యాంటీ బయాటిక్స్, బీ కాంప్లెక్స్, విటమిన్స్ ట్యాబ్లెట్‌తో పాటు బీపీ, షుగర్ ఔషధాలను కూడా అందుబాటులో ఉంచుతారు. ఈ దవాఖానాల్లో వైద్య పరీక్షలే కాకుండా వివిధ రకాల సేవలు కూడా అందుబాటులో ఉండనున్నాయి. ఏదైనా స్పెషాలిటీ వైద్యులతో మాట్లాడేందుకుంటే టెలీ కన్సల్టేషన్ సౌకర్యం అందుబాటులో ఉంటుంది.

ఇబ్బంది పడుతున్నాం



మర్రిగడ్డ ఉప ఆరోగ్య కేంద్రాన్ని పల్లె దవాఖానాగా మారుతూ భవన నిర్మాణాన్ని పూర్తిచేశారు. ఏడాది గడిచినా ప్రారంభించకపోవడంతో అద్దె భవనంలో అసౌకర్యాలతో ఇబ్బంది పడుతున్నాం. పల్లె ద వాఖాన ప్రారంభిస్తే ఇబ్బందులు తొలగుతాయి. – రేణుక, ఉప ఆరోగ్యకేంద్రం ఏఎన్ఎం, మర్రిగడ్డ

నిధులు కేటాయించాలి



పల్లె దవాఖానా భవనాన్ని నిర్మించి విద్యుత్ పనులు పూర్తిచేశారు. కానీ విద్యుత్ కనెక్షన్ ఇచ్చేందుకు విద్యుత్ లైన్ వేయించేందుకు గ్రామ పంచాయతీలో నిధులు లేవు. విద్యుత్ స్తంభాలు వేసేందుకు ఎమ్మెల్యే నిధులు కేటాయించాలి. విద్యుత్ సౌకర్యం కల్పించాలి. – నేతికుంట జలపతి, సర్పంచ్, మర్రిగడ్డ

ప్రారంభిస్తే అందుబాటులో



పల్లె దవాఖానాను ప్రారంభిస్తే గ్రామ ప్రజలకు వైద్యసేవలు అందుబాటులోకి వస్తాయి. ఉపఆరోగ్య కేంద్రంలో పూర్తిస్థాయి సౌకర్యాలు లేవు. కొత్తభవనాన్ని ప్రారంభిస్తే ఇబ్బందులు తప్పుతాయి. పనులు పూర్తికాగా ప్రారంభించాలని వైద్యాధికారుల దృష్టికి తీసుకెళ్లా. – చిలుక అంజిబాబు, సర్పంచ్, మూడపల్లి

కొనసాగుతున్న ‘ప్రజాపాలన’



ఎల్లారెడ్డిపేట : దరఖాస్తులు స్వీకరిస్తున్న నాయకులు



గంభీరావుపేట: దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

వేములవాడరూరల్: వేములవాడ మండలంలోని హన్మాజీపేటలో బుధవారం ప్రజాపాలన కార్యక్రమాన్ని ఎంపీడీవో రాంరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలువురు లబ్ధిదారులు దరఖాస్తులు సమర్పించారు. డిప్యూటీ తహసీల్దార్ లీలారాణి, ఎంపీటీసీ చెన్నాడి శ్యామల, చిలుక ప్రభాకర్, లావణ్య, మల్లేశం, అనిల్, మధు, అంజి తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: మండలంలోని గన్నెవారిపల్లె, నామాపూర్, మొర్రాపూర్‌లో నిర్వహించిన ప్రజా పాలనలో పెద్ద ఎత్తున దరఖాస్తులు చేసుకున్నట్లు తహసీల్దార్ గణేశ్ తెలిపారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి, ఎంపీడీవో రమాదే వి, నాయబ్ తహసీల్దార్ సురేశ్, సర్పంచులు విజ య, లక్ష్మి, దేవేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: ప్రజాపాలన కార్యక్రమాన్ని మండల వాసులు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ పూర్మాని మంజుల రాంలింగా రెడ్డి అన్నారు. మండెపల్లి, నేరెళ్ల, మల్లాపూర్, నర్సింహులపల్లెలో ప్రజాపాలనకు హాజరై దరఖాస్తులు స్వీకరించారు. ఎంపీపీ పడిగెల మానస, ఎంపీడీవో పి.లచ్చాలు, తహసీల్దార్ వెంకటలక్ష్మి, ఇన్‌చార్జి ఎంపీవో విజయేందర్ రెడ్డి, ఏపీవో నాగరాజు, ఏపీఎం సుధాకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

జంగారెడ్డిపల్లె, తిప్పాపూర్

ఇల్లంతకుంట మండలం జంగారెడ్డిపల్లె, తిప్పాపూర్‌లో ప్రజాపాలన కార్యక్రమాన్ని ఎంపీపీ వుట్కూరి వెంకట రమణ రెడ్డి ప్రారంభించారు. సర్పంచులు దమ్మని లక్ష్మీ లక్ష్మణ్, శ్రీలత నరేందర్ రెడ్డి, ఎంపీటీసీ పుష్పలత నాగయ్య, వార్డు సభ్యులు వేణు, చంద్రమౌళి, కార్యదర్శి వీణ, నాయకులు పాల్గొన్నారు.

వీర్నపల్లి: మండలకేంద్రంలో నిర్వహించిన ప్రజాపాలనలో 578 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో నరేశ్ కుమార్ తెలిపారు. సెస్ డైరెక్టర్ మల్లేశం, సర్పంచ్ దినకర్, ఎంపీటీసీ అరుణ్ కుమార్, ఉప సర్పంచ్ రవి, వార్డుసభ్యులు తదితకులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: మండలంలోని కొళ్లమద్ది, శ్రీగాధ, నర్మాల గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. కొళ్లమద్దిలో 410, శ్రీగాధలో 445, నర్మాలలో 876 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. తహసీల్దార్ భూపతి, సర్పంచులు కేశవరావు, బాబు, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండలంలోని నాలుగు గ్రామాల్లో 3546 మంది లబిబ్ధిదారులు దరఖాస్తులు చేసుకున్నారు. రాచర్లబొప్పాపూర్‌లో 1544 మంది, రాచర్లగొల్లపల్లిలో 1456 మంది, కోరుట్లపేటలో 441, దేవునిగుట్టతండాలో 105 మంది దరఖాస్తులు చేసుకున్నట్లు ఎంపీడీవో చిరంజీవి తెలిపారు. ఎంపీపీ రేణుక, జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు, తహశీల్దార్ రాంచంద్రం, సెస్ డైరెక్టర్ కృష్ణహరి, సింగిల్‌విండో చైర్మన్ కృష్ణారెడ్డి, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య కోరారు. మండలంలోని కోరుట్లపేట, దేవునిగుట్టతండాలలో నిర్వహించిన గ్రామసభల్లో పాల్గొని దరఖాస్తుల స్వీకరణను పరిశీలించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ గౌస్, జిల్లా కార్యదర్శి లింగంగౌడ్, నాయకులు రాజేందర్, శ్రీ నివాస్‌రెడ్డి, కొండాపురం శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌కే సా హెబ్, దత్తాత్రేయగౌడ్, కిష్టారెడ్డి, శ్రీనివాస్, బుగ్గ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

అయోధ్య రాముని అక్షింతలతో శోభాయాత్ర



కోనరావుపేట : కొలనూర్‌లో శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు



బోయినపల్లి: మల్కాపూర్‌లో..

కోనరావుపేట: మండలంలోని కొలనూర్‌లో అయోధ్య రాముని అక్షింతలతో బుధవారం శోభాయాత్ర నిర్వహించారు. ఆలయాల్లో ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామంలోని పుర వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఉప సర్పంచ్ శంకర్, ఎంపీటీసీ ప్రవీణ్‌కుమార్, అరవిందరావు, నాయకులు పాల్గొన్నారు.

మల్కాపూర్‌లో..

బోయినపల్లి: మండలంలోని మల్కాపూర్‌లో అయోధ్య రామమందిరం నుంచి వచ్చిన రాములోరి అక్షింతల శోభాయాత్ర నిర్వహించారు. మొదట ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులు అక్షింతలు, కలశంతో శోభాయాత్ర నిర్వహించారు. సర్పంచ్ నరేశ్, ఉపసర్పంచ్ ఐలయ్య, పరశురామ్, తదితరులు పాల్గొన్నారు.

రాజన్నపేట, రాచర్లగుండారంలో..

ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): మండలంలోని రాజన్నపేట, రాచర్లగుండారం గ్రామాల్లో రాములవారి అక్షింతలకు శోభాయాత్ర నిర్వహించారు. శ్రీఅంజనేయస్వామి ఆలయాల నుంచి ఊరేగింపుగా శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం వరకు శోభాయాత్ర నిర్వహించారు. గుండారంలో 400 ఇళ్లలో అక్షింతలను అందజేశారు. స ర్పంచులు శంకర్,భూక్య శంకర్‌నాయక్, అయ్యప్ప మాలధారులు, గ్రామస్తులు, వేదపండితులు పాల్గొన్నారు.

లింగన్నపేట, ముస్తఫానగర్..

గంభీరావుపేట(సిరిసిల్ల): అయోధ్య రామ మందిరం నుంచి వచ్చిన అక్షింతలతో లింగన్నపేట, ముస్తఫానగర్ గ్రామాల్లో బుధవారం శోభాయాత్ర నిర్వహించారు. మండలకేంద్రంలోని రామాలయం నుంచి అక్షింతలను డప్పుచప్పుళ్ల మధ్య, ఆయా గ్రామాలకు తీసుకెళ్లారు.

బోరు మోటార్ ప్రారంభం



ప్రారంభిస్తున్న ఎంపీపీ మానస

తంగళ్లపల్లి: మండలకేంద్రంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద మండల పరిషత్ నిధులతో ఏర్పాటుచేసిన బోరు మోటారును బుధవారం ఎంపీపీ పడిగెల మానస ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం బోరు మోటారును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, సర్పంచ్ అంకారపు అనిత, ఎంపీటీసీ కోడి అంతయ్య, ఉపసర్పంచ్ తిరుపతి, బీఆర్ఎస్ అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, సింగిల్‌విండో వైస్ చైర్మన్ వెంకటరమణ రెడ్డి, నాయకులు వైద్య శివప్రసాద్, మోర నిర్మల, సంధ్యారాణి, మచ్చ శ్రీనివాస్, భూపతి తదితరులు పాల్గొన్నారు.

తాటి చెట్టుపై నుంచి పడి గీత కార్మికుడికి గాయాలు



గాయపడ్డ ఎల్లాగౌడ్

ముస్తాబాద్: మండలంలోని గూడెంకు చెందిన గీత కార్మికుడు ఇడుగురాళ్ల ఎల్లాగౌడ్(55) బుధవారం తాటి చెట్టుపై నుంచి పడి తీవ్రంగా గాయపడ్డాడు. రోజుమాదిరిగానే బుధవారం కల్లు దింపేందుకు తాటి చెట్టు ఎక్కిన ఎల్లాగౌడ్ మోకు జారడంతో కింద పడిపోయాడు. ఈ ఘటనలో ఎల్లాగౌడ్ కుడి కాలు విరిగింది. తీవ్రంగా గాయపడ్డ ఎల్లాగౌడ్‌ను తోటి కార్మికులు వెంటనే సిరిసిల్లలోని జిల్లా ఆస్పత్రికి తరలించారు.

మూడు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

- ఆరుగురిపై కేసు.. వాహనాలు సీజ్

ఎల్లారెడ్డిపేట: మండలంలోని హరిదాస్‌నగర్ శివారులో అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను బుధవారం రాత్రి పోలీసులు పట్టుకున్నారు. ట్రాక్టర్‌ల యజమానులతో సహ ఆరుగురిపై కేసు నమోదు చేశారు. ఎస్సై రామాకాంత్ తెలిపిన వివరాలు. హరిదాస్‌నగర్‌లో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా.. మూడు ఇసుక ట్రాక్టర్లు అక్కడికి రావడంతో వాటిని ఆపి అనుమతి పత్రాల కోసం పరిశీలించారు. ఎలాంటి అనుమతులు లేకుండా మానేరువాగు నుంచి ఇసుకను తరలిస్తున్నట్లు గుర్తించి మూడు వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకొని స్టేషన్‌కు తరలించారు. అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్ల డ్రైవర్లు గడ్డం భార్గవ్, పులి కిషన్, కూడలి అశోక్‌తోపాటు ముగ్గురు యజమానులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ప్రజల వద్దకే పాలన

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



మాట్లాడుతున్న ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్



సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న ఆది శ్రీనివాస్

వేములవాడ: ప్రజల వద్దకే పాలన తీసుకువచ్చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, అర్హులైనవారు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని 17, 18, 19వ వార్డుల్లో నిర్వహించిన ప్రజాపాలనలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బింగి మహేశ్, కుమ్మరి శిరీష, కాలనీవాసులు పాల్గొన్నారు.

తలనీలాలు సమర్పించుకున్న అభిమానులు

కథలాపూర్ మండలం చింతకుంట గ్రామానికి చెందిన 20 మంది కాంగ్రెస్ నాయకులు తమ అభిమాన నాయకుడు, ఆది శ్రీనివాస్ వేములవాడ ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో రాజన్నకు తలనీలాలు సమర్పించి మొక్కు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆది కృతజ్ఞతలు తెలిపారు.

నివాళి

సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా పట్టణంలోని 19వ వార్డులో ఆమె చిత్రపటానికి ఆది శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆమె సేవలను ఆయన కొనియాడారు.

అయోధ్య అక్షింతలు ఇంటింటికీ చేరవేరుస్తాం



సమావేశమైన నాయకులు

ఎల్లారెడ్డిపేట: అయోధ్య రామ మందిరం నుంచి వచ్చిన అక్షింతలను ఇంటింటికీ చేరవేస్తామని హిందూ ఉత్సవ కమిటీ పేర్కొంది. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో పలువురు మాట్లాడారు. సమావేశంలో అమరేందర్‌రెడ్డి, ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, చందుపట్ల లక్ష్మారెడ్డి, నంది కిషన్, బొమ్మకంటి రవి, గంప నాగేంద్రం, నవ్వోతు రాము, మధు, యమగొండ బాల్‌రెడ్డి, గుండాడి వెంకట్‌రెడ్డి, గంట వెంకటేశ్, పందిర్ల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

8న సెస్ కార్యాలయం పునర్ ప్రారంభం



వెంకట్‌యాదవ్

వేములవాడ: వేములవాడలోని మండల పరిషత్‌లోసెస్ వినియోగదారులు సేవా సంస్థ కార్యాలయాన్ని ఈనెల 8న పునఃప్రారంభిస్తున్నట్లు సెస్ వినియోగదారుల ప్రతినిధి చిల్ల వెంకట్‌యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇకనుంచి వినియోగదారులకు కార్యాలయానికి వచ్చే ఇబ్బందులు తప్పుతాయన్నారు. అధికార, పాలకమండలి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సెస్ కార్యాలయం ప్రారంభోత్సవంలో వినియోగదారులు పెద్ద ఎ త్తున హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

తప్పుడు ఆరోపణలు మానుకోవాలి



మాట్లాడుతున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డిపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలు సరికాదని కాదని, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య అన్నారు. పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సిరిసిల్లలో కాసుల మల్లేశం చేసిన తప్పుడు ఆరోపణలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులు తమ పార్టీ నాయకులపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించబోమన్నారు. సమావేశంలో మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు సుడిది రాజేందర్, మండల ఉపాధ్యక్షుడు కొత్తపల్లి దేవయ్య, రాజునాయక్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ



భూమిపూజ చేస్తున్న సర్పంచ్

తంగళ్లపల్లి: మండలంలోని పెద్దలింగాపూర్‌లో చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకోసం బుధవారం సర్పంచ్ గొడిశెల జితేందర్ గౌడ్ ఆధ్వర్యంలో భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరులో చాకలి ఐలమ్మ చేసిన సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కులసంఘాల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ ఎంపికపై హర్షం

సిరిసిల్లటౌన్:హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నికపై ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన రాచకట్ల శేఖర్ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర అ . ధ్యక్షుడిగా కనకచంద్రం, రాష్ట్ర ప్రధాన కా ర్యదర్శిగా శేఖర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.



వేములవాడ అర్బన్ : చిత్రపటానికి పూల మాలవేస్తున్న అధ్యాపకులు



ఎల్లారెడ్డిపేట : ఉపాధ్యాయినులను సన్మానిస్తున్న నాయకులు



కోనరావుపేట : సుద్దాలలో..



సిరిసిల్ల ఎడ్యుకేషన్: చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు

సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి

దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని సిరిసిల్ల, వేములవాడ నియోజవర్గాల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి జీవితం మహిళా లోకానికి ఆదర్శమన్నారు. అనంతరం ఆమె చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఆమె చిత్రపటాలకు పూలమాలవేసి నివాళి అర్పించారు. కేక్ కట్‌చేసి పండ్లు పంపిణీ చేశారు. నాయకులు, తదితరులు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్